


## ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు సకల ఏర్పాట్లు



టిటిడి ఆధీనంలోని ఒంటిమిట్ట ఏకశిలానగరం కోదండరాముని ఆలయంలో బ్రహ్మోత్స వాలకు సకల ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఈఓ వీరబ్రహ్మం, విజిలెన్స్ వింగ్ వివిఎస్ఓ ఎస్టీవిరామ్‌కుమార్ ఆలయంలో ఏర్పాట్లు, సౌకర్యాల కల్పనపై తనిఖీ చేశారు. ప్రభాతవార్త-తిరుపతి

## పెద్దశేషవాహనంపై కోదండరాముడు

తిరుపతి(రవాణ),మార్చి 27ప్రభాతవార్త



తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాల్లో గురువారం రాత్రి పెద్దశేషవాహనం సేవ జరిగింది, రాత్రి స్వామివారు ఏడుతలల శేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు. భక్తులను అభయమిచ్చారు. ఈ సేవల్లో ఉదయం ధ్వజారోహణం చేశారు. గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల గోవిందనామస్మరణ, రామనామ మధ్య ధ్వజపట్టాన్ని అధిష్ఠింపజేశారు. ఉదయం ఆస్థానం, సీతా లక్ష్మణసమేత కోదండ రామస్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయరుస్వామి, చిన్నజీయరుస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆగమసలహాదారుడు సీతారామాచార్యులు, డిప్యూటీ ఈఓలు గోవిందరాజులు, నాగరత్న, ఏఈఓ రవి, సూపరింటెండెంట్ మునిశంకరన్, ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సంక్షేమ పథకాల్లో లబ్ధి..

### - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



కెడిపల్లిలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, హాజరైన మహిళలు.. గ్రామస్తులు

కుప్పం/ కుప్పంరూరల్, మార్చి 27 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ డికెపల్లి, జరుగు, కెడిపల్లి గ్రామాల్లో సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం పర్యటించి మహిళలనుద్దేశించి ప్రసంగించారు. అన్నివర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తప్పక లబ్ధి కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లేని విధంగా కుప్పానికి సిఎం చంద్రబాబు అనేక హామీలు ఇచా ్చరని వాటిని అమలు చేస్తారన్నారు. కుప్పం ప్రాంతంలో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు హంద్రీ-నీవాద్వారా కృష్ణాజలాలు, గండికోట నుంచి పైపులైన్ ద్వారా తాగునీటిని అందించేందుకు సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. కుప్పానికి పరిశ్రమలు తేవాలనే దృఢ నిశ్చయంతో సిఎం ఉన్నారని అం దుకు కొంత సమయ ం పడుతుందని తప్పక యువతకు ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు, కొళాయిలు, లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. కుప్పంలో ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఉచితంగా అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సలహాదారు నరేష్‌చారి, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నేతలు సాంబశివం, డా॥ వెంకటేష్, కన్నన్, రామచంద్ర, మహేంద్ర, సోమశేఖర్, గనిఉల్లా, నబీఉల్లా, నాగభూషణం, కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, కెడిపల్లి సర్పంచ్ సరస్వతిమోహన్, మహిళా నేతలు అనసూయ, సుగుణమ్మ, యశోదమ్మ,వసంతమ్మ, తిరుమగళ్, నగీనా, తహశీల్దార్ చిట్టిబాబు, ఎంపిడిఓ విజయదత్ తదితరులు పాల్గొన్నారు.

## దండాలమ్మ దయగల తల్లి కరుణించు..

చిల్లకూరు, మార్చి 27, ప్రభాతవార్త

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతరలో భాగంగా 3వ రోజు గురువారం ఆలయంలో భక్తుల తాకిడి ఎక్కువైంది. క్యూ లైన్లు పూర్తిగా నిండి భక్తులు ఆలయాన్నివివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని సుందరీ కరంగా తీర్చిదిద్దారు. దండాలమ్మ దయగల తల్లి కరుణించుఅంటూ భక్తులు ఆలయ ప్రాంగణంలో మారుమోగింది పోలేరమ్మ ఆలయం కూడా వివిధ రకాల పుష్పాలతో పాటు విద్యుత్ దీపాలఅలంకరణతో ప్రకరంగా చేయడం జరిగింది క్యూ లైన్ లో భక్తుల ఏర్పడింది భక్తుల వినోదం కోసం వీధిలో జాయింట్ వేలు రంగులరాట్నం డోరా మరెన్నో విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించారు పోలేరమ్మ తల్లికి భక్తులు కాను కులుగా దున్నపోతులు సమర్పించారు పిల్లలు లేని మహిళలు రావి చెట్టుకు ముడుపులు కట్టి మొక్కలు చెల్లించుకున్నారు అదేవిధంగా అమ్మ తల్లి పోసిన భక్తులు యాప చీరలు కట్టుకొని వేయికళ్ల కు ్నడలు నెత్తిన పెట్టుకొని ప్రదక్షిణ చేస్తూ మిరియాలు ఎర్రగడ్డలు వరి ధాన్యం గుడి పై చల్లతూ కోడి పిల్లలు గుడి పై వదులుతూ మొక్కులు చెల్లించుకున్నారు బంగారు చీర అలంకారంలో ముత్యాలమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు జాతర జరుగు ప్రదేశాల్లో ఎల్ఈడి టీవీలు ద్వారా జాతరలో జరుగు సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు చివరి రోజు కావడంతో కొనుపూరు చుట్టుపట్టు గ్రామాల నుండి కాకుండా రాష్ట్రాల మాల నుండి భక్తులు తాకిడి ఎక్కువైంది విధులని జనసంద్రంగా మారింది గూడూరు డిఎస్పి గీత కుమారి, దగ్గరుండి భక్తులకు భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పరివేక్షిస్తున్నారు అదేవిధంగా పేకాట, గుండాట, డైమండ్ డబ్బా, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉక్కు పాదం మోపారు పారిశుద్ధం, వైద్యం విద్యుత్తు త్రాగునీరుతో పాటు అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ జాతర విజయవంతనికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ జె శ్రీనివాస్ రావు, ఇన్స్పెక్టర్ శ్రీనివాసు బాబు, ఈవో నవీన్ కుమార్, కమిటీ సభ్యులు చిల్లకూర దశా రధరామిరెడ్డి, మారని సుబ్రహ్మణ్యం, సారంగ రమేష్, అన్ని శాఖల అధికారులు పాల్గొని ఉన్నారు.



## మంత్రి నారా లోకేష్ చొరవతో ఓ నిండు ప్రాణానికి జీవం...

### గ్రీన్ ఛానల్ ద్వారా పద్మావతి ఆసుపత్రి చేరిన గుండె.

రేణిగుంట మార్చి 27 ప్రభాతవార్త



ప్రత్యేక విమానంలో వచ్చిన గుండె

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో గురువారం రాత్రి విజయవాడ నుండి తిరుపతికి గ్రీన్ ఛానల్ ఆపరేషన్ ద్వారా గుండెను తరలించి ఓ నిండు ప్రాణాన్ని కాపాడారు. తిరుపతి పద్మావతి ఆసుపత్రిలో ఓ చిన్నారి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఆ బిడ్డకు గుండెను మార్చాల్సిన అవసరం ఏర్పడింది. ఈ క్రమంలో విజయవాడకు ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ మృతి చెందాడు. ఆ వ్యక్తికి చెందిన అవయవాలను ఐటీ మంత్రి నారా లోకేష్ జోక్యంతో యుద్ధ ప్రాతిపదికన విజయవాడ నుండి రేణిగుంటకు ప్రత్యేక విమానంలో తరలించారు. సదరు గుండెను పోలీసులు గ్రీన్ ఛానల్ ఆపరేషన్ ద్వారా తిరుపతి పద్మావతి ఆసుపత్రికి నిమిషాల వ్యవధిలో పంపారు.

## శెట్టిపల్లి భూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం

### ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు అందిస్తాం

### - ఇన్‌చార్జి మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రులు

తిరుపతి కలెక్టరేట్, మార్చి 27 ప్రభాతవార్త ః



దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూ సమస్యల పరిష్కార దిశలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవతో పరిష్కార విధగా అన్ని చర్యలు చేపట్టామని, వచ్చే ఏప్రిల్ లోపు శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలం కేటాయించి అందిస్తామని, శెట్టిపల్లి భూ పరి ష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఇన్‌చార్జి మంత్రులు అనగాని సత్యప్రసాద్, పురపాలక శాఖ మంత్రి నారాయణ,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సు నేపథ్యంలో విజయవాడలో సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి జిల్లా కలెక్టర్ శెట్టిపల్లి పెండింగ్ అంశాలు తీసుకెళ్ళగా, వెంటనే సీఎం స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, జిల్లా ఇన్‌చార్జి మంత్రికి, మున్సిపల్ శాఖ మంత్రికి, సీసీఎల్‌ఏ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి నగర పాలక కమిషనర్, వీసీ తుడాలు కలిసి వెంటనే సమన్వయ సమావేశం నిర్వహించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఈనేపథ్యంలో గురువారం విజయవాడలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, సీసీఎల్‌ఏ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, వీసీ తుడా ఎన్ మౌర్యలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు శెట్టిపల్లి భూ సమస్యల పెండింగ్ అంశాలు, క్లియరెన్స్ కావాల్సిన అంశాలపై జిల్లా కలెక్టర్ పూర్తిగా నివేదించారు. ఈ సందర్భంగా గ్రూపు ఆఫ్ మినిస్టర్స్ మాట్లాడుతూ ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఏప్రిల్ నెల ఆఖరి లోపు కేటాయించాలని ఆదేశించారు.

## కలంకారి కళాకారిణికి రాష్ట్రపతి ప్రశంస



ఢిల్లి ఎగ్జిబీషన్‌లో పాలురు పద్మావతి కలంకారి స్టాల్

శ్రీకాళహస్తి,మార్చి 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి కలంకారి ఖ్యాతిని దేశ నలు చెరగులా వ్యాపింపజేయటంలో కళాకారులు తమ ప్రతిభను చాటుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5 నుంచి 5 రోజుల పాటు జరిగిన ఎగ్జిబీషన్ కార్యక్రమాల్లో కళాకారులను ప్రోత్స హించుటకు సాక్షాత్తు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చొరవ చూపటం అభినందనీయం.న్యూఢిల్లిలో ఏడు రాష్ట్రాలకు చెందిన సుమారు 150 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన కళలను ప్రదర్శనకు ఏర్పాటు చేసారు.

**ఆంధ్ర కళలకు మంత్రముగ్ధులైన రాష్ట్రపతి**

ఐదు రోజుల పాటు జరిగిన ఎగ్జిబీషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు ఇచ్చారు. ఈ కళలతో రాష్ట్రపతి మంత్ర ముగ్ధులయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హాజరైన కళాకారుల్లో శ్రీకాళహస్తి నుంచి పాలూరు పద్మావతి కలంకారి కళాఖండాలను ప్రదర్శించారు. అలాగే పెడన నుంచి బ్లాక్ చిత్రాలు, ఏటిఉప్పాడ నుంచి బొమ్మలను ప్రదర్శించారు.ఈ మూడు అంశాలకు రాష్ట్ర పతి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.ప్రత్యేక డెమోకు అవకాశం కల్పించారు. వారి కళాఖండాల విధానాలను తెలుసుకున్నారు. కళాకారుల జీవితచరిత్రతో పాటు వారు ఎక్కడి నుంచి వచ్చారు.అనే అంశాలతో ప్రత్యేక డెమోను అందించారు. రెండు రోజులు రాష్ట్రపతియే స్వయంగా కళాకారులతో గడిపారు. కొనుగోలు చేయటమే కాకుండా అతిధులచే కొనుగోలు చేయించారు.

**ఇదో మరుపురాని అనుభూతి: పద్మావతి**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో మిలాఖత్ ఓ మరుపురాని అనుభూతి అని కలంకారి కళాకారిణి సాలూరు పద్మావతి అన్నారు. ఎగ్జిబీషన్‌కు సంబంధించి ఆమె తన అనుభవాలను వివరిస్తూ భారత ప్రభుత్వం వివిధకా అమృత్ మహోత్సవంను ఏడు రాష్ట్రాల కళాకారులతో ఏర్పాటు చేసారన్నారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి తమకు గడపటం తనకు ఎంతో సంతోషం కల్గించిందన్నారు. అలాగే రాష్ట్రపతి భవన్‌కు తీసుకెళ్ళి అక్కడ రాష్ట్రపతి కార్యకలాపాలను వివరించారన్నారు.



## ఈద్గా మైదానం శుభ్రం చేయిస్తున్న ముస్లిం మైనార్టీ టిడిపి నేతలు



రేణిగుంట మార్చి 27 ప్రభాతవార్త రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట ఈద్గా మైదానాన్ని టిడిపి రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పలువురు మైనార్టీ నేతలతో కలిసి పంచాయితీ పారిశుధ్య కార్మికుల ద్వారా గురువారం శుభ్రపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఈద్గా మైదానంలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో టిడిపి నేత నవాజ్ పలువురు టిడిపి,మైనార్టీ నేతలు పాల్గొన్నారు. .

## ప్రజా సమస్యలను పరిష్కరించండి.. సిపిఎం పార్టీ డిమాండ్.



. రేణిగుంట మార్చి 27 ప్రభాతవార్త రేణిగుంట మండలంలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిం చాలంటూ సిపిఎం పార్టీ నేతలు రేణిగుంట తహసి ల్దార్ కార్యాలయం ముందు గురువారం రాష్ట్ర వ్యాప్త సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా ప్రజా చైతన్య యాత్ర పర్యటన లో పార్టీ దృష్టికి వచ్చిన సమస్యల ను పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే మే జూన్ నెలలలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అంగేరి పుల్లయ్య, పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్, పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ, శివానందం, ఎంపీటీసీ సభ్యులు రాజేశ్వరి, రేణిగుంట సిపిఎం పార్టీ కార్యదర్శి ఈశ్వరమ్మ, కృష్ణ, రూరల్ కార్యదర్శి సెల్వరాజ్, తారకరామా నగర్ కార్యదర్శి సత్య శ్రీ, రాజశేఖర్, సుజాతమ్మ, దీప తదితరులు పాల్గొన్నారు.

## హోమియో వైద్యం సర్వరోగ నివారిణి... ఎం జి రెడ్డి.



రేణిగుంట మార్చి 27 ప్రభాతవార్త ఎంతో పురాతనమైన హోమియో వైద్యం ద్వారా అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని టిడిపి యువ నాయకులు, రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు, ఎన్ ఎస్ ఏ ఐ వైస్ చైర్మన్ ఎం జి రెడ్డి అన్నారు. రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో గురువారం ఎం జి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిపక్షం రోజులకు నిర్వహించే ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష ప్రజాదరణ లభించింది. అనేకమంది రోగులకు వైద్యులు డాక్టర్ హారికా రెడ్డి, డాక్టర్ అవంతిక తమ బృందంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.

## రూ.1.80లక్షలతో రాజ్యాంగ నిర్మాత, గాంధీ విగ్రహాలకు కంచె



తొట్టంబేడు, మార్చి 27 ప్రభాతవార్త రూ.1.80లక్షలతో మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, అహింసావాది మహాత్మాగాంధీ విగ్రహాలకు రక్షణ కల్పించేందుకు కంచెను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, అహింసావాది మహాత్మాగాంధీ విగ్రహాలను ఏర్పాటు వైకాపా సీనియర్నాయకుడు ఉన్నంవాసుదేవనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈవిగ్రహాల ఏర్పాటుతో కార్యాలయానికి కొత్తకళ సంతరించుకున్న విషయం విదితమే. అయితే ఈ విగ్రహాలకు రక్షణ కల్పించడం కోసం విగ్రహాల చుట్టు కంచెను ఏర్పాటు చేస్తున్నారు. ఈకంచె ఏర్పాటుతో విగ్రహాలకు రక్షణతో పాటు ఎవ్వరు ఈప్రాంతంలోకి రాకుండా ఉండేందుకు వీలుంటుంది.

## ఉపాధిహామీలో బదిలీలు-ఏపిఓగా కళ్యాణి



.తొట్టంబేడు, మార్చి 27 ప్రభాతవార్త మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో బదిలీలు జరిగాయి. ఇక్కడ ఏపిఓగా సుదీర్ఘకాలంగా పనిచేసిన సుజాత ఏర్పేడు మండలానికి బదిలీ అయ్యారు. తొట్టంబేడు మండల ఏపిఓగా పాకాలలో పనిచేస్తున్న కళ్యాణిని నియమించారు.ఇక కంప్యూటర్ ఆపరేటర్లు గోవర్ధన్ శ్రీకాళహస్తి మండలానికి బదిలీకాగా, పెళ్ళకూరు నుంచి ఒరుగంటి సురేష్, బుచ్చినాయుడుకండ్రిగ నుంచి ఎం.కుమారిలను కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించారు.

## కన్నుల పండువగా సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట



తొట్టంబేడు, మార్చి 27 ప్రభాతవార్త మండలంలోని విరూపాక్షపురం గ్రామంలో నూతనంగా నిర్మితమైన సీతారామచంద్ర స్వామివి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్ఛార్జి వినుత కోట పాల్గొన్నారు. వీరికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం విరూపాక్షపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు సీతారామచంద్రస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మరియు మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. నెలరోజుల పాటు నిర్వహించే ఉభయదారుల్లో స్వామిఅమ్మవార్లకు ప్రత్యేకపూజలు అనంతరం శ్రీరామ పట్టాభిషేకం, కళ్యాణోత్సవం కార్యక్రమాలు గ్రామస్తులంతా కలసి జరుపుకోవాలని వినుత కోట అన్నారు. కార్యక్రమంలో రమేష్, గణేష్, మణి, లక్ష్మణ్, పేట చిరంజీవి, తులసీరాం, వెంకటరమణయాదవ్, హేమంత్, జ్యోతిరాం, దుమ్మురాయల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం

తొట్టంబేడు, మార్చి 27 ప్రభాతవార్త పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్.జాకీర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో భాను ప్రకాష్రెడ్డికి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు జరుపుకోవాలని విద్యా శాఖ ఆదేశాలు జారిచేయక పిడిఎస్యు ఆధ్వర్యంలో ఎన్నిపలుమార్లు విద్యాశాఖ అధికారులుకు చెప్పినప్పటి నుంచి వారి మాటలు కూడా పెడచెవిన పెడుతున్నారని కొన్ని ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్దంగా పాఠశాలలను నడుపుతున్నట్లు ఆర్డీవో దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించి పాఠశాలల యాజమాన్యాలపై చర్యలుతీసుకోవాలని కోరారు

## శివయ్య సన్నిధిలో ఆర్టీసి జోనల్ చైర్మన్



.శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి ఏపిఎస్ఆర్టీసి జోనల్ చైర్మన్ విజయవాడ మరియు బోర్డు డైరెక్టర్ రెడ్డి అప్పల నాయుడు కుటుంబసమేతంగా విచ్చేశారు. వీరికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ సూచనలతో స్వామిఅమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేయించారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకున్న అనంతరం ఆలయంలోని మృత్యుంజయస్వామి సన్నిధిలో స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించి వేదపండితుల ఆశీర్వచాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో శ్రీకాళహస్తి ఆర్టీసి డిఎం మునిచంద్రయ్య, సిబ్బంది వైడి.కుమార్, ఆలయ ఏపిఆర్ఓ శ్రీనివాసులు, కంటికం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మునిశేఖర్రెడ్డికి మాజీ ఎంఎల్ఏ నివాళులు

.తొట్టంబేడు, మార్చి 27 ప్రభాతవార్త



మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన మునిశేఖర్రెడ్డి ఇటీవల మృతిచెందడంతో గురువారం మునిశేఖర్రెడ్డి కర్మక్రియల్లో మాజీ ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్రెడ్డి పాల్గొని మునిశేఖర్రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరుశ్రీనివాసులు, తొట్టంబేడు ఇన్ఛార్జి ఉన్నంవాసుదేవనాయుడు, కోవిచంద్రయ్యనాయుడు, శ్రీరాములురెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు శ్రీవారిసురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్కుమార్, మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు సాధనమున్నారాయల్, బుల్లెట్జయశ్యాం, అల్లూరయ్య, వయ్యలమనోహర్రెడ్డి, మునిరెడ్డి, పల్లం గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు గాలికి . . .



శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలో ప్రభుత్వ నిబంధనలను అమలు చేయటంలో ప్రైవేటు పాఠశాలలు నిర్లక్ష్యం చేస్తున్నారని గురువారం పిడిఎస్యు సారధ్యంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి ఒక వేళ బడిని ప్రకటించారని నాయకులు ఆర్డిఓకు వివరంచారు. అయితే శ్రీకాళహస్తిలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను పాటించకపోగా ఎండలు మండుతున్నా మానవత్వం పసిబిడ్డలనే భావం మరచి రెండుపూటలా పాఠశాలలను నడుపుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని వివరించారు.

## 30న ఉగాది: 6న శ్రీరామనవమి

శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని తెలుగుసంవత్సరాది సందర్భంగా ముస్తాబుచేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.బాపిరెడ్డి గురువారం తెలిపారు.తెలుగుపండగలకు దేవాదాయశాఖ ఆదేశాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గతంలో ఆంగ్ల సంవత్సరాది అంటే దేవాలయాలు కిట కిట లాడేవని అయితే ఆ సంప్రదాయానికి స్వస్తి చెప్పి తెలుగుసంవత్సరాదికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈ నేపథ్యంలో ఈ నెల 30 ఆదివారం తెలుగుసంవత్సరాదికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.పూల ముస్తాబులు స్వామి అమ్మవార్ల రాత్రి సింహాసనం వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కాగా ఆలయంలో పంచాంగ శ్రవణం, సాయంత్రం కవిసమ్మేళనం ఉంటుందని ఇఓ తెలిపారు. కాగా ఏప్రిల్ 6న శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబందంగా నిర్వహిస్తున్న పట్టాభిరామ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలను కన్నులపండువగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

## ఉమ్మడి జిల్లా పురోహిత సంఘ అధ్యక్షుడిగా మహేష్శర్మ

విజయపురం, మార్చి 27 ప్రభాతవార్త: ఉమ్మడి చిత్తూరు జిల్లా పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సంఘ అధ్యక్షుడిగా విజయపురంకు చెందిన వందవాసి మహేష్శర్మను గురువారం చిత్తూరులో ఎన్నుకున్నారు. ఆయనను కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఆయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నంది వాహనంపై శ్రీ సదాశివేశ్వరుడు శ్రీ కామాక్షిదేవి



పుత్తూరురూరల్, మార్చి 27 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో నంది ప్రదోషం సందర్భంగా గురువారం సాయంత్రం శ్రీ కామాక్షిదేవి శ్రీ సదాశివ స్వామి నంది వాహనంపై ఆలయ ప్రదక్షిణం కార్యక్రమం నిర్వహించారు. మూల ఉత్సవ విగ్రమాలకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా ప్రత్యేక పూజలు చేసి నంది వాహనానికి అభిషేకాలు, అలంకరణలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## సుందరయ్యనగర్ కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

పుత్తూరు రూరల్, మార్చి 27 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని 3వ వార్డుకు చెందిన పిళ్లారిపట్టు వద్ద 186 బార్ సబ్ డివిజన్ 8,9లో 2008లో ఇంటి స్థలాలు 150 మందికి ఇవ్వడం జరిగింది. వారికి పట్టాలు ఇవ్వాలని పుత్తూరు తహసీల్దార్ వెంకటేశ్వరులకు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గతంలో అనేకమైన భూ పోరాటం చేసి ఇంటి స్థలాలు సాధించడం జరిగిందని, వారికి పట్టాలు ఇచ్చి హౌసింగ్ పెట్టి లబ్ధిదారులకు అందజేయాలని తహసీల్దార్ని కోరారు. తహసీల్దార్ స్పందించి మీ న్యాయమైన కోరికలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యదర్శి వెంకటేష్, నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్లే, విజయకుమార్, శివ, సుందరయ్య నగర్ కాలనీ వాసులు కల్పనమ్మ, అరుణ, జయమ్మ, కైలాసమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ముఖ్యమంత్రి రేఖగుప్తాని కలసిన నిషిధరాజు

పుత్తూరురూరల్, మార్చి 27 ప్రభాతవార్త: నగరి నియోజకవర్గబీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ



సభ్యులు ఎం.నిషిధరాజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీలో అధికారిని చేపట్టిన మహిళా భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి రేఖగుప్తాని మర్యాదపూర్వకంగా మంత్రి కార్యాలయంలో కలసి సన్మానించారు. నిషిధరాజుతో పాటు బీజేపీ జాతీయ మహిళా మోర్చా కార్యకర్తలు ఉన్నారు.

## రాష్ట్ర వైసీపీ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా ఉగ్గుమూడి గురునాథం

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 27 ప్రభాతవార్త: వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా బీఎన్ కండ్రిగ మండలానికి చెందిన ఉగ్గుమూడి గురునాథం నియమించడం జరిగిందని తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురునాథం మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కలసికట్టుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.



## ఏపీఐఐసీ ఆళత్తూరు భూముల్లమ పరిశీలించిన ఆర్డీవో

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 27 ప్రభాతవార్త: ఏపీఐఐసీ ఆళత్తూరు భూములను ఎస్డీసీ శ్రీకాళహస్తి



ఆర్డీవో భానుప్రకాష్రెడ్డి గురువారం పరిశీలించారు. ఆళత్తూరు ఏపీ భూములను పరిశీలనలో భాగంగా కొత్తపాలెం రైతులు 35 ఎకరాలు రెవెన్యూ పట్టా భూములను పరిశీలించారు. భూముల విషయంలో ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఇటువంటి పొరపాట్లకు అవకాశం ఉండదని రైతులకు సూచించారు. ఈ పరిశ్రమలో మండల సర్వేయర్ రాజ్కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య, ఏపీఐసీ సర్వేయర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## అమెజాన్ సేవలు మరింత విస్తృతం

తిరుపతి విద్య, మార్చి 27 ప్రభాతవార్త అమెజాన్ సేవలు మరింత విస్తృతమైనట్లు అమెజాన్ ఫ్రెష్ ఇండియా డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పూర్తిబాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఇప్పుడు దేశవ్యాప్తంగా 170 నగరాల్లో విస్తరించిం దన్నారు.అమేజాన్ ఫ్రెష్ పండ్లు,కూరగాయలు, పాలు,బ్రెడ్,ఫ్రోజెన్ ఉత్పత్తులు,సౌందర్య వస్తువులు,బేబీ కేర్ అవసరాలు,వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, పెట్ సరఫరాలు సహా వెట్,డ్రై కిరాణా సరుకుల విస్తృత శ్రేణిని అందిస్తోందని తెలిపారు.తాజాదనం,నాణ్యతను నిర్ధారించడానికి,అమేజాన్ ఫ్రెష్ విక్రేతలు పండ్లు, కూరగాయ లను 11,000మంది రైతుల నుండి సేకరిస్తారని తెలిపారు. ఈ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వేడుకగా రంగస్థలి దినోత్సవం



తిరుపతి(రవాణ),మార్చి 27ప్రభాతవార్త సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం రాయలసీమ రంగస్థలిఅని, రంగస్థలి దినోత్సవాన కళాకారులు తమతమ నైపుణ్యాన్ని ప్రదర్శించారని రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి చెప్పారు గురువారం కళాకారులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నటరాజస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. నాటక రంగంలో విశేష ప్రతిభచూపిన రంగస్థల కళాకారులు కెఎన్ రాజా, కస్పా పద్మనాభంలను గుండాల గోపీనాథరెడ్డి కళాకారులు ఘనంగా సన్మానించారు. కళాకారులుగా వారు రాణించిన తీరు గుర్తుచేశారు.

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి



పాకాల, మార్చి 27, ప్రభాతవార్త పాకాల మండలం దామలచెరువు పంచాయతీ నందు గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. పాకాల పోలీసులు తెలిపిన వివరాల మేరకు దామలచెరువు అజాద్ నగర్కు చెందిన అల్లావుద్దీన్ కుమారుడు ఆసీఫ్ (20) బైకుపై పాకాలకు బయల్దేరి వస్తుండగా మార్గమధ్యలో కుక్కలపల్లి సమీపంలోని రైల్వే గేట్ దగ్గర ఎదురుగా వస్తున్న పుంగనూరు ఆర్టీసీ బస్సు, బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయనీ ఈ ఘటనలో ఆసీఫ్ తలకు తీవ్రమైన గాయాలయ్యి అతను అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుడు సూళ్లూరుపేటలోని ఓ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాకాల సీఐ సుదర్శన్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సదుం ఎంపీపీగా మాధవి ఎన్నిక



సదుం, మార్చి 27, ప్రభాతవార్త



గురువారం జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీకి చెందిన పాలమంద ఎంపీటీసీ మాధవి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన బి ఎల్లప్ప మృతి చెందడంతోఎంపీపీ పదవి ఖాళీగా ఉండింది. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి పలమనేరు ఆర్డిఓ భవాని ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో పాలమంద ఎంపీటీసీగా ఉన్న మాధవినీ అందరు ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన మాధవిని జడ్పిటిసి సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు ధనుంజయ రెడ్డి, అమరావతి పుత్రరాజు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, పలువురు సర్పంచులు మల్లికార్జున్ నాయుడు, మనోహర్ రెడ్డి, మురళీ రెడ్డి, వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ బాబురెడ్డి ,ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, మల్లికార్జున ,మంగమ్మ, స్వరూప, శ్రీలత, నాయకులు రవికుమార్ రెడ్డి, రాంబాబు, రవి,వాసులు అభినందించారు. ఎంపీడీవో హరిబాబు, తాసిల్దార్ మారుప్ హుస్సేన్, ఎస్ఐ షేక్షావలిలు ఎన్నికలు సజావుగా జరిపేందుకు ఏర్పాటు చేశారు.

## ఘనంగా సంస్కృత వర్సిటీలో స్టూడెంట్స్ టాలెంట్ ఫెస్టివల్

తిరుపతి విద్య, మార్చి 27 ప్రభాతవార్త జాతీయ సంస్కృత వర్సిటీలో ప్రతి సంవత్సరం



భారతదేశంలోని సంస్కృత వర్సిటీలో అధ్యయనం చేస్తున్న సంస్కృత విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీయడానికి నిర్వహించేటువంటి ఆల్ ఇండియా సాంస్క్రిట్ స్టూడెంట్స్ టాలెంట్ ఫెస్టివల్ 2024-25 ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం వర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభించడం జరిగినది. ముఖ్యఅతిథిగా సాంస్క్రిట్ అకాడమీ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ.పెన్నా మధుసూదన్ విచ్చేసి విశ్వవిద్యాలయ కులపతి ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వాలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ప్రొ.పెన్నా మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం కొరకు నిర్వహించే ఈ ఆల్ ఇండియా లెవెల్ టాలెంట్ ఫెస్టివల్ విశిష్టమైనదని వివరించారు. విశ్వవిద్యాలయ రిజిస్టర్ కె.వి నారాయణరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా ఇటువంటి పోటీలను నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి చేస్తున్నటువంటి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి వర్సిటీ కులానుశాసకులు ప్రొ.సి.రంగనాథన్,ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ,ప్రొ. సత్యనారాయణ ఆచార్య,ప్రొ.ఎన్.లత, ప్రొ.రాధా గోవింద త్రిపాఠి,పిఆర్వో ప్రొ.వి. రమేష్ బాబు, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడుగా చంద్రమోహన్రెడ్డి ఏకగ్రీవం

తిరుపతిరూరల్, మార్చి27 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు మూలం చంద్రమోహన్రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గురువారం తిరు పతిరూరల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి కె.జుబేద అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో చంద్రమోహన్రెడ్డి మండల పరిషత్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. 32మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిటిసి సభ్యులు పాల్గొని, ఏకవాక్య తీర్మానంతో ఆమోదం తెలిపారు. తిరుపతిరూరల్ మండలంలో 37 మంది ఎంపిటిసి సభ్యులు ఉండగా వైసిపికి చెందిన 32మంది ఎంపిటిసి సభ్యులతో పాటు శ్రీనివాసపురం, పెరుమాళ్ళపల్లి ఎంపిటిసి సభ్యులు హాజరుకాగా, తిరుచానూరు, పుదిపట్ల, రణధీరపురానికి చెందిన ఎంపిటిసి సభ్యులు హాజరు కాలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 32మంది ఎంపిటిసి సభ్యులు ఏకవాక్య తీర్మానంతో పేరూరు ఎంపిటిసి-1 మూలం చంద్రమోహన్రెడ్డి బలపరిచారు. చంద్రమోహన్రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఉప మండలాధ్యక్షుడు, పైడిపల్లి ఎంపిటిసి సభ్యుడు విడుదల మాధవరెడ్డి పేరు ప్రస్తావించగా, ఇన్చార్జి ఎంపిపి, తిరుచానూరు ఎంపిటిసి-6 వేముల యశోధ బలపరిచారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రమోహన్రెడ్డికి ప్రిసైడింగ్ అధికారి ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందజేసి, మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేయించారు.

## రామిరెడ్డిపల్లి ఉప సర్పంచ్గా వెంకటరమణ



చంద్రగిరి, మార్చి 27 ప్రభాతవార్త: రామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్గా వెంకటరమణ ఏకగ్రీవమయ్యారు. వార్డు సభ్యులు ఇద్దరు గైర్హాజరు కాగా 6 మంది జానకీరామ్, మునిరాజ, దీప, నాగరత్న, మధుమాలిని, ఉమ కలసి టిడిపికి సానుబూతిపరుడుగా వున్న జి.వెంకటరమణను ఉప సర్పంచ్గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి వెంకటరత్నం నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మురళీదర్ నాయుడు, వాసు, సిద్దం నాయుడు, భాస్కర్ నాయుడు, లోకాద్రి నాయుడు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "పట్టెడన్నం సేవా సమితి" వార్షికోత్సవం



చంద్రగిరి, మార్చి 27 ప్రభాతవార్త: స్థానిక భారతి నగర్లోని పట్టెడన్నం సేవా సమితి కార్యాలయంలో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరాశ్రయులైన పేదలను, వృద్దులను అక్కున చేర్చుకుని వారిని ఆదరించి అన్నీతామై వ్యవహరించి కాలం చేస్తే అంతిమ సంస్కారాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

రామచంద్రాపురం, మార్చి 27 ప్రభాతవార్త: ఉపాధిహామీ పథకంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ హెచ్చరించారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. డిఆర్పిలు పంచాయతీల వారీగా తనిఖీ నివేదికలను సభకు చదివి వినిపించారు. మస్టర్లలో కూలీల సంతకాలు లేకునా బిల్లులు చెల్లించడం, కొలతల్లో వ్యత్యాసాలు వంటి అక్రమాలను గుర్తించినట్లు వివరించారు. అత్యధికంగా సి.కె.పల్లిలో రూ.65 వేలు, అత్యల్పంగా నడవలూరులో రూ.500/-లు అవినీతి జరిగినట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, ఏపిడి రెడ్డెప్ప, డివిఒ శివయ్య, ఎంపిడిఓ ఇందిర, ఏపిఓలు హంసవేణి, సుజాత, టిఆర్పిలు కె.నాగరాజు, రవిశంకర్, రవి, కె.జె.సి.బోస్, తదితరులు పాల్గొన్నారు.

## గురువులు త్రిమూర్తులతో సమానం



రామచంద్రాపురం, మార్చి 27 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు త్రిమూర్తులతో సమానమని ఎంఈఓ జయవేలు అన్నారు. గురువారం కమ్మకండ్రిగ చేకూరి నాగమనాయుడు, ఎర్రమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు మురళి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. విద్యాబోధన సులభ పద్దతిలో మురళి బోధించే వారని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, అతిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజశేఖర్ రెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం వాసుదేవ నాయుడు, భాషోపాధ్యాయ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు దొడ్డా ఉమామహేశ్వర్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులపై దులుపుతున్న రెవెన్యూ సిబ్బంది



సత్యవేడు, మార్చి 27 ప్రభాతవార్త: సత్యవేడు రెవెన్యూకు సంబంధించిన పలు రికార్డుల బూజు దులిపే పనిలో సిబ్బంది తలమునక లయ్యారు. ఈ క్రమంలో సూళ్లూరుపేట ఆర్డీవో, సిబ్బంది రంగ ప్రవేశం చేశారు. గురు వారం సత్యవేడు తహసీల్దార్ కార్యాలయం చేరుకుని రికార్డు గదిని తెరిచి రికార్డులన్నీ ఒక్కొక్కటిగా కార్యాలయం లోపలికి తెచ్చి గ్రామాల వారిగా రికార్డులను వేరు చేస్తున్నారు. 28 పంచాయతీలకు సంబంధించి పాత అడంగళ్లు రికార్డులను గుర్తించి ఒక క్రమ పద్ధతిలో రికార్డు గదిలో ఏర్పాటు చేయనున్నట్టు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. తద్వారా భవిష్యత్తులో రెవెన్యూకు సంబంధించి ఏ రికార్డు కావాలన్న సులువుగా గుర్తించడానికి వీలు పడుతుంది. రికార్డులు వేరు చేయడం, తనిఖీకి సంబంధించి వీడియో చిత్రీకరణ కూడా కొనసాగుతోంది.

## మండల అభివృద్ధిలో అందరి సహకారం అవసరం

కేవీబీ పురం, మార్చి 27 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలాన్ని అభివృద్ధి చేసుకోవడంలో అందరి సహకారం అవసరమని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపునిచ్చారు. ఆయన కేవీబీ పురం అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం అమలు చేయనున్న సొంత ఇల్లు లేని పేదలకు 3 సెంట్లు ఇంటి పట్టాల పంపిణీ, పక్కా ఇళ్ల నిర్మాణం, కొత్త రేషన్కార్డు, కొత్త పింఛన్ పంపిణీ పథకాలను కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మండలంలో పర్యటిస్తున్నారని సమాచారం ఉన్నప్పటికి అగ్రికల్చర్, ఫారెస్ట్, ఆర్టీసీ, మెడికల్ ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ కార్యక్రమానికి దుమ్మా కొట్టారు. సంబంధిత శాఖ అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పలు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. పెరిందేశం గ్రామానికి చెందిన గౌతమి కుటుంబ సభ్యులకు రూ.80.34 వేలు చెక్కు అందించారు. అనంతరం వగత్తూరు చేరుకుని ఏపీ మోడల్ స్కూలు చైర్మన్ అవసరం సురేష్రెడ్డి మాతృమూర్తి జయలక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాలంజలి ఘటించారు.

## రెండవ వైస్ ఎంపీపీ ఎన్నిక

విజయపురం, మార్చి 27 ప్రభాతవార్త:



విజయపురం మండలంలో రెండో వైస్ ఎంపీపీగా కోసలన గరం ఎంపీటీసీ కన్నెమ్మను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎన్నుకు న్నారు. గతంలో విజ యపురం ఎంపీటీసీ దశరథ రెండో వైస్ ఎంపీపీగా ఉన్నారు. ఆయన ఎంటీఎస్ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడంతో వైస్ ఎంపీపీ స్థానం ఖాళీ పడింది. 8 మంది ఎంపీటీసీల్లో ఏడుగురు హాజరై చేతులెత్తడం ద్వారా వైస్ ఎంపీపీని ఎన్నుకున్నారు. ఎన్నికలను డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో రాజేంద్ర, ఎస్ఐ రంగ, రఘు తదిత రులు సమర్థవంతంగా నిర్వహించారు. ఎన్నికైన వైస్ ఎంపీపీని వైసీపీ నాయకులు కుమారస్వామిరెడ్డి, శివరాజు, గోవర్ధన్నాయుడు, చెంచు వరప్రసాద్, గుణశేఖర్రెడ్డి తదితరులు శాలువలతో సత్కరించారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు మంజు బాలాజీ, రాజగోపాల్, నాయకులు సతీష్యాదవ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్సీకి చేరిన సీబీఏ త్రీ, ఏసెట్ ప్రశ్నాపత్రాలు

సత్యవేడు, మార్చి 27 ప్రభాతవార్త: సత్యవేడు మండల విద్యాశాఖ రిసోర్స్ కేంద్రానికి సీబీఏ త్రీ, ఏసెట్ ప్రశ్నాపత్రాలు చేరుకున్నాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1 నుంచి 9వ తరగతి వరకు చదువుకుంటున్న 3514 పిల్లలకు ఫైనల్ పరీక్షలు నిర్వహించడానికి విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 1 నుంచి 8వ తరగతి వరకు సీబీఏ త్రీ, 9వ తరగతికి సంబంధించి ఏసెట్పరీక్షలను నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎంఈవో రవి పేర్కొన్నారు. ఏప్రిల్ 7వ తేదీ నుంచి 17 తేదీ వరకు పరీక్షలు కొనసాగుతుందన్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరగనుందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్సీకి చేరిన ప్రశ్నాపత్రాలను విద్యాశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. త్వరలోనే వీటిని ఆయా పాఠశాలలకు పంపనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ఉష, సిబ్బంది పాల్గొన్నారు.

## చర్మకారులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

వెంకటగిరిరూరల్, మార్చి 27 ప్రభాతవార్త:సమాజంలో అణగారిన చర్మకార్మికుల కుటుంబాలకు తెలుగుదేశం ప్రభుత్వం చేయూతనిస్తుందని టిడిపి నాయకులు మల్లరం బాబు అన్నారు. గురువారం అయిన విలేఖర్లుతో మాట్లడుతూ కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో నడిబోడ్డున కైవల్యనది గట్టు ప్రక్కన రోడ్డు పైన చర్మకారు వృత్తిపై జీవనం సాగిస్తు చేతి నిండా పని లేక చాలిచాలని డబ్బులతో దుర్భర జీవనం సాగిస్తున్నారని తెలిపారు. స్దానిక ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ దృష్టి తీసుకోని వెళ్ళి వీరికి ఎస్‌సి, సబ్ ప్లాన్ నిధులను చర్మకార్మికులు కుటుంబాల అభివృద్ధికి హెచ్చించే విధంగా చూస్తామని తెలిపారు.అదే విధంగా ఇంటి స్దలం,ఇల్లు రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వలని కోరారు. ఎస్సీ కార్పోరేషన్ నుంచి బ్యాంకులు రుణాలు మంజూరు చేసేవిధంగా జిల్లా ఉన్నతాధికారులు చోరవ తీసుకోవాలని తెలిపారు.అయిన వెంట చర్మకార్మికులు తదితరులు ఉన్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా ఐపిఎల్ బెట్టింగులు

వెంకటగిరిరూరల్,మార్చి 27ప్రభాతవార్త: తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో ఐపిఎల్ జోరు రోజు రోజుకు మీతిమీరి పోతుంది. అంతే కాదు నియోజకవర్గంలో అన్ని మండలాలతో పాటు వెంకటగిరిలో అయితే గుట్టు చప్పుడు కాకుండా ఐపిఎల్ బెట్టింగులు అధికం అవుతున్నాయి. యువత పూర్తి స్దాయిలో బెట్టింగులు వైపు మొగ్గు చూపుతూ, తమ తల్లి తండ్రులకు తెలియ కుండా వడ్డీ వ్యాపారస్తులు దగ్గర అధిక వడ్డీలకు అప్పులు చేసి మరి బెట్టింగులల్లో జేబులు కాళి చేసుకోంటున్నారు. ఐపిఎల్ బెట్టింగులల్లో రాత్రికి రాత్రే లక్షల రూపాయలు చేతులు మారుతున్నయని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటి కైన ఉన్నాతాధికారులు చోరవ తీసుకోని ఐపిఎల్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపాలని స్ధానికులు కోరతున్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



సూళ్లూరుపేట, మార్చి 27 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించి బార్ అసోసియేషన్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్య క్షుడిగా తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎస్ఎ కరీమ్, ప్రధాన కార్యదర్శిగా కె.ధర్మా ప్రసాద్, ఉప కార్యదర్శిగా పీడీ బాలరాజు, కోశాధికారిగా సి.రమేష్, గ్రంథాలయ కార్యదర్శిగా శేషగిరి రావు, మహిళా ప్రతినిధిగా బి.సౌమ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎస్.శ్రీరాములు యాదవ్, పి.లక్ష్మయ్య, పిఎన్‌ఆర్‌వి ప్రసాద్, నిషాంత్ సుల్తానా, మురళీ, ఎన్.శ్రీనివాసులు ఎన్నికయ్యారు. వీరిని పలువురు అడ్వకేట్లు అభినందించారు.

## షార్ కాలనీలో వివాహిత ఆత్మహత్య!

సూళ్లూరుపేట, మార్చి 27 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని షార్ ఉద్యోగులు నివసించే డిఆర్‌డిఎల్ కాలనీలో సుజాత (34) అనే వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బుధవారం రాత్రి ఈ విషయ మై పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ బ్రహ్మనాయుడు సంఘటన స్ధలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనారోగ్య కారణాలతో ఆమె ఆత్మహత్య చేసుకొని ఉంటుందని ఈ ప్రాంత వాసులు చెప్తున్నారు.

## ఎన్‌బికెఆర్‌లో ఘనంగా పరిగ్రాహ్ 2కె25 సదస్సు




కోట, మార్చి 27 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో గురువారం సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పరిగ్రాహ్ 2కె25 (జాతీయ స్థాయిశాస్త్ర సాంకేతిక సదస్సు) నిర్వహించారు. ఈ సదస్సును ముందుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మౌలిక వసతుల రూపకల్పనలో సివిల్ ఇంజినీర్ల ఆవశ్యకతను వివరించారు.అనంతరం సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం సృజనాత్మకతను వెలికి తీసేందుకు పరిగ్రాహ్ 2కె25 సరైన వేదిక అని పేర్కొన్నారు. ఈ సదస్సులో భాగంగా పేపర్ ప్రజంటేషన్ పోటీలకు వివిధ కళాశాలల నుంచి 40కి పైగా సాంకేతిక పత్రాలు సమర్పించగా అందులో 10 పత్రాలను ఎంపిక చేశారు. అంతేకాకుండా పోస్టర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్, క్యాట్ మూడ్ సాంగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సంజయ్, కోకన్వీనర్ డాక్టర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



కోట, మార్చి 27 ప్రభాతవార్త: క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తిరుపతి లోని స్విమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో పింక్ బస్ పేరిట మొబైల్ స్క్రీనింగ్ వాహనం ఏర్పాటు చేసి సచివాలయాల పరిధిలో సేవలందిస్తోంది. ఈ క్రమంలో గురువారం కోటలోని సచివాలయం-1లో పింక్ బస్ రావడంతో జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఆయన క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పింక్ బస్ సేవలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించి ప్రజల ప్రాణాలు కాపాడాలనే బృహత్తర సంకల్పంతో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. శుక్రవారం కేశవరం, చిట్టేడు గ్రామాల్లో పింక్ బస్ అందుబాటులో ఉంటుందన్నారు. ఏప్రిల్ 2, 3తేదీలలో కోట సచివాలయం-2,3లలో స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టేడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, ఎంపిటిసిలు షేక్ షంషుద్దీన్, దారా సురేష్, ఆశా వర్కర్లు, స్విమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరు జాతరపై పుస్తకావిష్కరణ



కోట, మార్చి 27 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతరల్లో ఒకటైన కనుపూరు జాతర గురించి డాక్టర్ గాది శ్రీనివాస్ పుస్తకాన్ని రచించారు. ఆ మేరకు ఆ పుస్తకాన్ని కోటలో ప్రజలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంతో శ్రమించి రచించిన ఈ గ్రంథంలో కనుపూరు గ్రామంలో పోలేరమ్మకు జరిగే జాతర లో అనుసరించే ఆచారాలు, సంప్రదాయాలు వివరించగా తెలియ జేశారు. పోలేరమ్మ, ముత్యాలమ్మ దేవతలు ఈ ప్రాంతంలో ఎలా ఆవిర్భ వించారు, అమ్మవారికి సేవలు ఎలా అందిస్తారనే అంశాలను కూలంకషంగా వివరించారు. జాతరలో జరిగే ప్రతి చిన్న అంశాన్ని కూడా విశ్లేషించి సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈయన ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో తెలుగు ఆచార్యులుగా పనిచేస్తున్నారు.

## పాఠశాలలో రికార్డులు పరిశీలించిన ఎంఇఓ



కోట, మార్చి 27 ప్రభాతవార్త: కోట మండలం తిన్నెలపూడి యూపి స్కూలులో గురువారం మండల విద్యాశాఖ అధికారి డి.మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. ఉదయం పూట స్కూలుకు విద్యార్థులు ఎన్ని గంటలకు వస్తున్నారో తెలుసుకుని హాజరు పట్టికను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై విద్యార్థులకు వివరించారు.

## ఆధార్ సెంటర్లో చోరీ

**- రూ.లక్ష విలువచేసే ప్రింటర్ ఐరిష్ పరికరాలు అపహరణ**




గూడూరు, మార్చి 27 ప్రభాతవార్త: గూడూరు టౌన్ లో రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర ఎం.పి.డి.ఓఆఫీస్ వద్ద గిరిజన ఆధారం నమోదు కేంద్రంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు గ్రిల్ ఇంచేసి రూమ్ తాళం పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గదిలో ఉన్న ఐరిష్ కెమెరా ప్రింటర్ దొగతనం చేశారు నిర్వకుడు వల్లూరు వెంకటేష్ గురువారం ఉదయం వచ్చి షాపు తీసే ప్రయత్నంలో గ్రిల్ విరచి ఉండటం చూసి అవాక్కయ్యాడు. ఈ పరికరాలు విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు. వెంటనే పోలీసులు దొంగలను గుర్తించి తన పరికరాలు ఇప్పించాలని నిర్వాకుడు వల్లూరు వెంకటేష్ విజ్ఞప్తి చేసారు.

# గూడూరు డివిజన్

## కార్యకర్తలకు అండగా ఉంటా: నేదురుమల్లి



బాలాయపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తలు నాయకులకు తన వంతు అండగా ఉంటానని ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జయంపు గ్రామానికి చెందిన వెంకటగిరి మాజీ ఏఎంసి చైర్మన్, వైఎస్ఆర్‌సిపి నాయకులు వెందోటి మధుసూదన్‌రెడ్డి తల్లి సుగుణమ్మ ఇటీవల మృతి చందడంతో ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు మధుసూదన్‌రెడ్డిని, కార్తీక్‌రెడ్డిలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంట కలువై మాజీ జడ్పిటిసి అనిల్ కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దశరథ రామ్‌రెడ్డి, శంకరయ్య, శ్రీనివాసులు, చింతల శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



వెంకటగిరి, మార్చి 27 ప్రభాతవార్త: వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యమని ట్రాన్స్కో ఎస్ఈ సురేందర్ నాయుడు తెలిపారు. వెంకటగిరిలోని ఏడిఏ కార్యాలయంలో ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశ నిర్వహించారు. వేసవి కాలంలో కరెంటు కోత ఉండదని తెలిపారు. అధిక లోటును తట్టుకునేందుకు కొత్తగా ట్రాన్స్ఫార్మర్లను అవసరమైన చోట ఏర్పాటు చేస్తామని తెలిపారు. వినియోగదారులు చెప్పే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు కూడా నిరాటంకంగా కరెంటు సరఫరా చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఏ ఈ లు అశోక్ రెడ్డి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్, డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

వెంకటగిరి, మార్చి 27 ప్రభాతవార్త: ఏపీఆర్జేసీ ఇంటర్, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శారద భాయ్ చౌదరి తెలిపారు. వెంకటగిరిలోని ఏపీఆర్జేసీ కళాశాలలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 31వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ నెల 25వ తేదీన జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో నిర్వహిస్తారని చెప్పారు. పూర్తి వివరాలు కోసం 8712625075 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని కోరారు.

## నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

వెంకటగిరి, మార్చి 27 ప్రభాతవార్త: మున్సిపాలిటీ బడ్జెట్ మీటింగ్ ఈనెల 28వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ను అధికారులు రూపొందించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి అజెండా కాపీలను కౌన్సిలర్లకు పంపారు. 2025-26వ సంవత్సరంగాను 90కోట్ల 56లక్షల రూపాయలతో బడ్జెట్ను రూపొందిం చారు. సాధారణ మరియు మూలధనం ద్వారా 1026494 2008 కోట్ల రూపాయ లుగా రూపొందించారు. అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ను రూపొందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియ బడ్జెటును ప్రవేశ పెట్టనున్నారు.

## భూములు లోపాలను సవరించి పంపండి:సబ్ కలెక్టర్

కోట,మార్చి 27ప్రభాతవార్త: గూడూరు నియోజవర్గంలోని రైతులకు సంబంధిచిన భూములల్లో ఎక్కువగా నోషనల్ ఖాతాలు, పోలం విస్తర్ణం, సర్వే నెంబర్లు, తేడాలు వస్తున్నాయని వీటిని ఆయా గ్రామాల విఆర్‌ఓలు సమగ్రంగా రికార్డల ప్రకారం శుక్రవారం సాయంత్రం లోపల అందించాలని గూడూరు సబ్ కలెక్టర్, రాఘవేంద్రామీనా కోరారు. ఆయన గురువారం సాయంత్రం కోట మండల తహసీల్దార్ కార్యాలయాం విచ్చేశారు. విఆర్‌ఓలుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కు నిత్యం రైతులు నుంచి పోల్లాల విస్తరణాలు, ఖాతానెంబర్లు, నోషనల్ నెంబర్లు పై పిర్యాదలు అందుతున్నాయని అందువల్ల విఆర్‌ఒలు రికార్డుల ప్రకారం వేరిఫై చేసి వివరాలు పంపాలని ఆదేశించారు. భూములు లోపాలు, సవరించి తనకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ కార్యక్రమ లో తహశీల్దార్, కె.జయజయరావు, మండల సర్వయర్, గోపినాథ్ రెడ్డి, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా గురునాథ స్వామి అంకమ్మల గ్రామోత్సవం



చిల్లకూరు, మార్చి 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని తుర్పు కనుపూరు గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో భాగంగా గురువారం మూడవరోజు ఘనంగా గురునాథ స్వామి అంకమ్మ, సత్తి పోలేరమ్మ, సిద్ధలయ్య, పరుశురాముల బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. గంగ పెట్టి నేతన పెట్టుకుని గొల్లలు విర తాళ్లు వేసుకుంటూ తప్పట్లు తాళాలు, కోమ్ము ఊదుతూ బాణా సంచాల నడుమ ఊరేగింపు నిర్వహించారు అర్ధరాత్రి గణాచారి రెండు తాడిచెట్ల మధ్య ఏర్పాటు చేసిన ఉయ్యాలలో ఊగుతూ ఉయ్యాల సేవ నిర్వహించారు. ఆఖరి రోజు కావడంతో రాష్ట్రాలు నుండి కాకుండా కనుపూరు చుట్టుపక్కల గ్రామాలను ప్రజలు పోలేరమ్మ ముత్యాలమ్మ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయం చుట్టూ భక్తులు పిల్లలు లేని మహిళలు రావి చెట్టుకు ముడుపులు పట్టుకుని మొక్కలు చెల్లించుకున్నారు అదేవిధంగా అమ్మవారి గుడిపై కోడి పిల్లలు ఎర్రగడ్డలు మిరియాలు వరి ధాన్యాలు చల్లతో అమ్మ ముత్యాలమ్మ అని కరుణించు అంటూ వేడుకున్నారు. చివరి రోజు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని డి.ఎస్.పిలు గీతాకుమారి, చెంచు బాబు ,సిఐ కిషోర్ బాబు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. కృష్ణపట్నం సెక్యూరిటీ ఎన్సిసి సిబ్బంది వాలంటీర్లు భక్తులకు సేవలందిస్తు న్నారు. భక్తుల మీద కోసం ఆదాని కృష్ణపట్నం కోర్టు, నవయుగ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిట్ వారు గొప్ప సినీ పాట కచేరి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా నవనీత పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి ప్రసాదంగా పొంగలి దద్దోజనం మజ్జిగ ప్యాకెట్లు అందించారు.

## లోకేష్‌ను కలసిన పోతుగుంట



పుత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి అయిన నారా లోకేష్ బాబును పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు గురువారం మంగళగిరిలో మర్యాద పూర్వకంగా కలిశారు. గత 35 సంవత్సరాలుగా తాను పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తూ అధిష్టానానికి విధేయంగా ఉన్నానని విన్నవించు కున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా లోకేష్‌బాబు ఆయనకు భరోసా ఇచ్చారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుపతి(రవాణ),మార్చి 27ప్రభాతవార్త: తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగి ంది. ఈనెల 30వతేదీ ఉగాది ఆస్థానం కారణంగా ఈ కార్యక్రమం చేపట్టారు. సుగందపరిమళ ద్రవ్యాలతో శుద్ధిచేశారు. పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఈ కార్యకమంలో ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి,సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ,అర్చకులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుది ప్రజల ప్రభుత్వం : భువనేశ్వరి




కుప్పం, మార్చి 27 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడుది ప్రజల ప్రభుత్వం అని సిఎం చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం కుప్పం మండల కార్యాలయంలో అలిప్ సంస్థ ద్వారా ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు ఫుడ్ ప్రాసెసింగ్‌పై పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమం శిక్షణ తరగతులను నారా భువనమ్మ ప్రారంభించి ప్రసంగించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలని ముప్పై ఏళ్ల క్రితం డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో సిఎం చంద్రబాబు మహిళా శక్తిని మేలుకొలిపారన్నారు. మహిళలకు దేవుడి శక్తి అందించాడని ఆ శక్తిని మహిళలు తమ మంచికి వాడాలని సూచించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కుప్పంలో కడ ద్వారా అలీప్ సంస్థ మహిళా పారిశ్రామికవేత్తలను వారి కాళ్లపై వారు నిలబడేలా చర్యలు చేపట్టిందన్నారు. అలీప్ సంస్థ ఎండి రమాదేవి అనేకమంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారన్నారు. కుప్పం పరిధిలో ఎలిప్ సంస్థ ఏర్పాటు అంశంపై ఐఎఎస్ అధికారి వికాస్ మర్మత్‌తో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ పి.డి.వికాస్ మర్మత్, అలీప్ సంస్థ ఎండి రమాదేవి, వనిత, శ్రీదేవి, అనసూయ,రాష్ట్ర నేతలు గోపీనాథ్, వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చెంచుకృష్ణయ్య

నాయుడుపేట, మార్చి 27 ప్రభాతవార్త: నాయుడుపేట బార్ అసోషియేషన్ నూతన అధ్యక్షుడుగా న్యాయవాది ఆశా చెంచు కృష్ణయ్య ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో చెంచుకృష్ణయ్య విజయం సాధించారు.అలాగే ఉపాధ్యక్షుడుగా చిట్టేటి నారాయణ, ప్రదాన కార్యదర్శిగా పొట్లపూడి శ్రీనివాసులు,కోశాధికారిగా పరుశురామయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబరుగా చిరంజీవి ఎన్నికయ్యారు. అధ్యక్షులు చెంచుకృష్ణయ్య మాట్లాడుతూ తనవిజయం కోసం సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయ వాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

నాయుడుపేట, మార్చి 27 ప్రభాతవార్త: ప్రముఖ సినీనటుడు రామ్‌చరణ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు నాయుడుపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీకేక్ కట్‌చేసి పలువురు అభిమానులకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో చిరంజీవి యూత్ నాయకులు శెట్టిపల్లి యశ్వంత్, కుమార్, అబ్బాస్, గౌస్, గౌతమ్, రామ్‌చరణ్ అభిమానులు తదితరులు ఉన్నారు.

## హోషికియా కారు షోరూం ప్రారంభోత్సవం



తిరుపతి కలెక్టరేట్, మార్చి 27 ప్రభాతవార్త : చిత్తూరులోని ఇరువారం రహదారిలో హోషికియా కారు షోరూంను మేనేజింగ్ డైరెక్టర్ సి. జగన్నాథరెడ్డ గురువారం రోజున నూతనగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెరకు నిరంజన్, సి.భారతి, సి.హోషిమరెడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ సి.జగన్నాథరెడ్డి మాట్లాడుతూ ఇక్కడ కియాలోని అన్ని కార్ల సేల్స్, సర్వీస్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో భాగంగా నూతనంగా విడుదలయిన కియా సిరోస్ కారును నూతన షోరూంలో ఆవిష్కరించారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 8.99లక్షల నుంచి అందుబాటులో ఉన్నాయన్నారు. పెట్రోలు, డీజల్ ఇంజన్ ఆప్షన్స్, మాన్యువల్, ఆటోమేటిక్ వేరియంట్‌లలో ఎనిమిది రంగులలోనూ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కస్టమర్లు, షోరూం సిబ్బంది పాల్గొన్నారు. కియా కార్ల బుకింగ్ కోసం సెల్ 9281403695 ను సంప్రదించవచ్చునని మేనేజింగ్ డైరెక్టర్ సి.జగన్నాథరెడ్డి తెలియజేశారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జేసీ శుభం బన్సల్**



తిరుపతి కలెక్టరేట్, మార్చి 27 ప్రభాతవార్త : వైజాగ్-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్, సీబీఐసీ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో జేసీ, డీఆర్వో నరసింహులు, సంబంధిత అధికారులతో కలిసి వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి పనులలో భాగమైన పలు ఇండస్ట్రీయల్ కారిడార్ నీటి సరఫరా పనులు, రోడ్డు విషయాలు, తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, నీటిపారుదల, తదితర శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్ళూరుపేట ఆర్డీవో కిరణ్మయి, తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్‌రెడ్డి, సంబంధిత మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టి అభివృద్ధికి సహకరించండి : కమిషనర్

నాయుడుపేట, మార్చి 27 ప్రభాతవార్త: నాయుడుపేట మున్సిపాల్టీ అభివృద్ధికి పట్టణ ప్రజలు అందరు కలిసి సహకరించాలని మున్సిపాల్టి కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇళ్ళు,కుళాయి, ఖాళీస్థలంపై పన్నులు వడ్డీ రాయితీ 50శాతం తగ్గించడం జరిగిందన్నారు. నాయుడుపేట పట్టణంలోని ప్రజలు ఈనెల 31లోపు ఆస్థిపన్ను చెల్లించి రాయితీ పొందవచ్చునన్నారు.

## విద్యార్థి చదువుకు చేయూత



నాయుడుపేట,మార్చి 27 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులతో అవస్థలుపడుతూ నర్సింగ్ చదువు తున్న శ్రీలక్ష్మికి నాయుడుపేట రోటరీక్లబ్ వారు చేయూతనిచ్చి అండగా నిలిచారు. నాయుడుపేట మున్సిపాల్టిలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న రాజేశ్వరి కుమార్తె శ్రీలక్ష్మి తల్లి సంపాదనపై ఆధార పడి నర్సింగ్ చదువుతుంది. విషయం తెలుసుకొన్న నాయుడుపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్‌రన్నర్స్ యుఎస్ఏ మునగాల కృష్ణరావు ఆర్థికసహాయంతో గురువారం నాయుడుపేట రోటరీక్లబ్ ప్రసిడెంటు పెసల జయరాజుగోపాల్ విద్యార్థినికి లక్షఇరవైవేల రూపాయలు నగదును ఆయన చేతులమీదుగా అందజేశారు. ఆయన మాట్లడుతూ శ్రీలక్ష్మి నర్సింగ్ చదివేందుకు అయ్యేఖర్చు రోటరీక్లబ్ భరిస్తుందని ఆయన తెలియజేశారు.

## పొలంలోకి దారి చూపించమని ఎమ్మార్వోకు వినతి

గూడూరు, మార్చి 27 ప్రభాతవార్త: మండలం మంగళపూర్ గ్రామస్తులు తమ పొలంలోకి దారి చూపించాలని గూడూరు ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చారు. తిరుపతి జిల్లా గూడూరు మండలం మంగళపూర్ గ్రామ వాస్తవ్యులు అయిన మాకు సర్వే నంబర్‌లో ఉన్న 4ఎకరాల 10 సెంట్లు భూమికి దారి కల్పించండి అని గూడూరు రూరల్ మండలం మంగళపూర్ వాస్తవ్యులు ఓజిలి పెంచలయ్య, బూదూరు గురవయ్య, బల్లి సునీత, వల్లూరు శ్రీనివాసులు అనే వ్యక్తులు గూడూరు ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మేము పొలంలోకి దారి విషయమై హైకోర్టు లో పిటిషన్ వేసి అర్థించగా నాకు గౌరవ హైకోర్టు వారు 30.01.2025 తేదీన విచారించి మాకు ఆర్డర్ ఇచ్చి ఉన్నారు. ప్రస్తుతం మేము మా భూమిని బాగు చేసుకొనుటకు, మా పొలమునకు వెళ్ళుటకు మాకు ఎటువంటి దారి లేదు. నా పొలంలో పనులు చేయుటకు, ట్రాక్టర్ ఇతర పరికరములు తీసుకొని పోవుటకుమాకు ఎటువంటి దారిలేదు. మా పొలంలోకి వెళ్లి సాగు చేసుకునేందుకు మాకు దారి చూపించవలసిందిగా విన్నవించు కుంటున్నామన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

బాలాయపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: మండలంలోని వెంగమాంబపురం గ్రామానికి చెందిన సాధనాల పద్మనాభం (38) విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. గేదెలను కడిగేందుకు విద్యుత్ మోటారు పంట పొలాల్లో వేగా షాప్ తగిలి పద్మనాభం మృతి చెందాడు. యువకుడు మృతితో వెంగమాంబ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పద్మనాభంకు భార్య పిల్లలు ఉన్నారు. మృతుడు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి ఎస్సై కామినేని గోపి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ : ఏపీడి



వాకాడు, మార్చి 27 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీన ఉపాధి హామీ పథకం కార్యక్రమ ంలో ఇటీవల జరిగిన సామాజిక తనిఖీ బహిరంగ వేదిక కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ ప్రసాద్‌కి వాకాడు ఫీల్డ్ అసిస్టెంట్‌ను మార్చాలని టిడిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. జిల్లా పిడి ఆదేశాల మేరకు బుధవారం ఏపీడి వరప్రసాద్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఏపిడి వరప్రసాద్ మాట్లాడుతూ వసంతమ్మపై సమగ్ర విచారణ చేపట్టడం జరిగిందని, నివేదిక తయారు చేసి జిల్లా అధికారి పీడికి పంపడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో విజయమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి బైక్ బోల్తా

**- యువకునికి తీవ్ర గాయాలు**



చిల్లకూరు, మార్చి 27 ప్రభాతవార్త: చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతర చివరి రోజు అమ్మవారిని దర్శించుకుని తిరిగి వెళ్తున్న ఓజిలి మండలం బత్తలాపురం గ్రామానికి చెందిన కాకాణి ప్రణయ్ కుమార్ బైక్ పై కనుపూరుకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో బల్లవోలు గ్రామ సమీపంలో అదుపు తప్పి బైక్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రణయ్ కుమార్ తలకు తీవ్ర గాయాలైయింది. గాయపడిన యువకుడిని 108 వాహనం సహాయంతో గూడూరు ప్రాంతీయ వైద్య శాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నారు.